APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



రామయ్యా.. ఇదేందయ్యా! 2లో



అర్జంట్‌గా పిల్లలను కనండి! 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 04-03-2025 | సంపుటి : 15 | సంచిక : 222 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్


# కరోనా కన్నా కాంగ్రెస్ డేంజర్

**ప్రభుత్వ చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ**

**సీఎం రేవంత్ తప్పిదాల వల్ల పడిపోయిన వృద్ధిరేటు**

**తెలంగాణలో చేతకాని రేవంత్ పాలన**

- ఎస్ఎల్‌బీసీలో కాంగ్రెస్ ప్రభుత్వం సెం.మీ. కూడా తవ్వలే!
- బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలకు ధీటుగా కేటీఆర్ కౌంటర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ఎస్ఎల్‌బీసీలో సెం.మీ. కూడా తవ్వలే!**

ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గ మని మండిప డ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది

మిగతా 2వ పేజీలో...



# అంగరంగ వైభవంగా ఆస్కార్ పండగ

- ఆనోరా మూవీకి అవార్డుల పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక

**లాస్‌ఏంజిల్స్ :**
యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను

మిగతా 2వ పేజీలో...

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సంచలన సవాల్
- రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేస్తారా?
- ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్
- ఎస్ఎల్బీసీ సకాలంలో పూర్తి చేయకనే ప్రమాదం
- ప్రాజెక్టు పనులు ఆలస్యమవటానికి కేసులు వేసింది మీరుకాదా?
- బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందనటం జోక్ ఆఫ్ ద మిలీనియం.
- ఎస్ఎల్బీసీ వద్దకెళ్లకుండా ఎన్నికల ప్రచారానికెళ్ళింది నిజంకాదా?
- పచ్చి అబద్దాలు, నోటికి వచ్చినట్టు కారుకూతలు బంద్ చెయ్
- ప్రభుత్వం వైఫల్యాల్ని జరగబోయే అసెంబ్లీలో ఎండగడతాం



2లో

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

- గిర్ వన్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ



**గాంధీనగర్- నీలగిరివార్త :**
ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని

మిగతా 2వ పేజీలో...



# కరీంనగర్‌లో చెల్లని ఓట్ల కలకలం!

- 70వేలకు పైగా ఓట్లు చెల్లనవి గుర్తింపు
- ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో వెలుగు!
- కరీంనగర్‌లో కౌంటింగ్ హాల్ వద్ద ఉద్రిక్తత
- ఆందోళనకు దిగిన పలువురు పోటీ అభ్యర్థులు
- పట్టభద్రుల ఓటు నమోదుపై అనుమానాలు
- కొత్త ఓటర్లకు అధికారులు అవగాహన కల్పించలేదని ధ్వజం
- రీ పోలింగ్‌కు ఇండిపెండెంట్ అభ్యర్థుల డిమాండ్
- నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో 14మంది ఎలిమినేట్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కరీంనగర్ -మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నిక కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. గ్రాడ్యూయేట్ ఎన్నికల్లో ఇప్పటి వరకు దాదాపు 70 వేలకు పైగా చెల్లని ఓట్లు నమోదు కావడంతో కౌంటింగ్ సెంటర్ వద్ద ఇండిపెండెంట్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. చాలా మంది కొత్త ఓటర్లకు ఎన్నికల అధికారులు సరైన అవగాహన కల్పించకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే పెద్ద-ఎత్తున చెల్లని ఓట్లు నమోదు అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఎన్నికల కమిషన్ బాధ్యత వహిస్తూ రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇక ఇదే జిల్లాల్లో జరిగిన టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి కౌంటింగ్ కొనసాగుతున్నది. ఈ స్థానానికి మొత్తం పోల్ అయిన ఓట్లు 25,032 ఓట్లు కాగా ఇందులో 821 చెల్లని ఓట్లుగా అధికారులు తేల్చారు. మిగతా ఓట్ల లెక్కింపు ఈ రోజు రాత్రి 12 గంటల వరకు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున చెల్లని ఓట్లు నమోదు కావడంపై సోషల్ మీడియాతో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిల్లలకు చదువులు

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణ సీఎం రేవంత్ మార్పు తథ్యం!

- ఆ పనిమీదే మీనాక్షి నటరాజన్ నియామకం
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే పదేళ్లు తానే సీఎంగా ఉంటానన్న రేవంత్
- ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ ఆడబిడ్డ ఆశీర్వాదం ముఖ్యం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో అతి త్వరలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని సంకేతాలు కనిపిస్తున్నాయని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు.మిషన్ చేంజ్ టాస్క్‌పైనే మీనాక్షి నటరాజన్ తెలంగాణకు ఏఐసీసీఇన్‌చార్జిగా వచ్చారని అన్నారు. డిసెంబర్ నెలలోపే ముఖ్యమంత్రిని మార్చేందుకు మీనాక్షి రంగం సిద్ధం చేస్తున్నారు.ఇప్పటికే సీఎం పీఠంపై భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నేశారని కీలక ఆరోపణలు చేశారు. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంను లెక్కచేయడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రుల పనితీరులోనూ చాలా మార్పులు వచ్చాయని అన్నారు. ఎవరికీ శాఖల మీద అవగాహన

మిగతా 2వ పేజీలో...

# ఏపీనే ఎక్కువగా నీళ్ల దోపిడీ

- కృష్ణా జలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం
- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఆంధ్ర
- తెలంగాణ నికర జలాలకు ఏపీ కుచ్చుటోపీ
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశ-మయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి,

మిగతా 2వ పేజీలో...

# 8న ఊరూరికి వెళ్తాం

- హామీలు అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్
- లేదంటే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు
- కోటీమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు
- మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం
- కాంగ్రెస్ సర్కారు తీరుపై ఎమ్మెల్సీ మండిపాటు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెపా-ఏరు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశా-ారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వ-రులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని

మిగతా 2వ పేజీలో...

# మోదీ మంచోడు! కిషన్ రెడ్డి చెడ్డోడు!!

- రేవంత్ పొలిటికల్ డబుల్ గేమ్
- రాజకీయం అర్థం కాక కాంగ్రెస్ నేతల్లోనూ అయోమయం
- రేవంత్ మాట తీరులో మార్పు ఎందుకు వచ్చింది?

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా డబుల్ గేమ్ ఆడుతున్న విషయంపై మెల్లగా స్పష్టత వస్తోంది. వనపర్తిలో జరిగిన సభలో ఆయన మోదీ చాలా మంచోడన్నట్లుగా మాట్లాడారు. కిషన్ రెడ్డి మాత్రమే అడ్డుపడుతున్నట్లుగా చెప్పుకొచ్చారు. దీంతో అందరూ ఆశ్చర్య పోవాల్సి వచ్చింది. జాతీయ స్థాయి అంశాల వరకూ మోదీని విమర్శిస్తు న్నారు. కానీ తెలంగాణకు వచ్చే సరికి కిషన్ రెడ్డిని మాత్రమే టార్గెట్ చేస్తున్నారు. అక్కడే అసలు రేవంత్ రాజకీయం

మిగతా 2వ పేజీలో...

# ఎమ్మెల్సీ పేర్ల కోసమేనా..?

- సీఎం రేవంత్ ఢిల్లీ టూర్‌పై పార్టీలో సందేహాలు
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ
- ప్రాధాన్యత సంతరించుకున్న సీఎం ఢిల్లీ పర్యటన



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో మరో ఎన్నికల సమరానికి నగారా మోగింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నిక కోసం నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసింది. ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్‌ల పదవీ కాలం మార్చి 29తో ముగియనున్నది. ఈ ఐదు స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికలు నిర్వహించనున్నారు షెడ్యూల్ మార్చి మూడో తేదీన నోటిఫికేషన్ జారీమార్చి మూడు నుంచి పదో తేదీవరకూ నామినేషన్ల స్వీకరణమార్చి 11న నామినేషన్ల పరిశీలనమార్చి 13న నామినేషన్ల ఉపసంహరణ మార్చి 20వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ పోలింగ్ మార్చి 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ.

**ఎన్నికల రణరంగానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సంసిద్ధం!**

తెలంగాణలో మరో సమరానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమయ్యాయి. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకుఎన్నికలప్రక్రియ ముగిసింది ఇప్పుడు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం శాసనసభలో పార్టీలకున్న సంఖ్యా బలాన్ని బట్టి అధికార కాంగ్రెస్ పార్టీకి మూడు ఎమ్మెల్సీ స్థానాలు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ సీటు దక్కే అవకాశం ఉంది. ఒక్క సీటుకు పోటీ

మిగతా 2వ పేజీలో...

# అర్జంట్‌గా పిల్లలను కనండి!

- కొత్త దంపతులకు తమిళ సీఎం పిలుపు
- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాట సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



**నీలగిరివార్త- స్టేట్‌బ్యూరో :** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదిక కన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబ నియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగిన ప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు.

# రామయ్యా.. ఇదేందయ్యా!

- అయోధ్య ఆలయం వద్ద చెప్పుల కుప్పలు
- ప్రవేశమార్గం, నిష్క్రమణ దారులు వేరు కావడమే సమస్య
- మున్సిపాలిటీకి తలనొప్పిగా మారిన తొలగింపు

**అయోధ్య- నీలగిరివార్త :** ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా భక్తుల రద్దీ అయోధ్యను కూడా తాకడంతో స్థానిక నగర పాలికకు గత నెల రోజులుగా గుట్టలుగా పేరుకుపోతున్న చెప్పుల తొలగింపు పెద్ద సమస్యగా మారింది. ప్రతిరోజూ లక్షల సంఖ్యలో భక్తులు విడిచిపెడుతున్న పాదరక్షల తరలింపునకు అధికారులు ప్రొక్లెయిన్లు, ట్రాలీలను వాడాల్సి వస్తోంది. ఆలయంలోకి రాక, పోకల నిబంధనలు మార్చడమే ఈ సమస్యకు కారణం. ఆలయ ప్రవేశంలో ఉన్న మొదటి గేటువద్ద భక్తులు చెప్పులు విడిచిపెడతారు. గుడి లోపల దాదాపు అర కిలోమీటరు మేర ఉన్న వృత్తాకార మార్గాల్లో తిరిగి, దర్శనానంతరం మళ్లీ అదే గేటు నుంచి ఇదివరకు బయటకు వెళ్లేవారు. నెల రోజులుగా విపరీతమైన రద్దీ ఉండటంతో 3వ నంబరు గేటు నుంచి బయటకు పంపుతున్నారు. మళ్లీ మొదటి గేటు వద్దకు వచ్చి చెప్పులు తీసుకోవాలంటే అయిదారు కిలోమీటర్లు నడవాలి. దీంతో చాలామంది వట్టికాళ్లతోనే వెళ్లిపోతున్నారు. ఇదే అసలు సమస్యకు కారణమయ్యింది.



# ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందింది వీరే!

- ఉత్తరాంధ్ర,నల్లగొండఖమ్మంవరంగల్ టీచర్ ఎన్నికల్లోపీఆర్టీయుగెలుపు
- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య
- నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి
- ఉత్తరాంధ్రలో టీచర్ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులు నాయుడు
- ఏపీ,తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :** ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పనిలో ఉన్న అధికారులు. రెండురాష్ట్రాల్లో మొత్తం 6 ఎమ్మెల్సీ లకు సంబంధించ కౌంటింగ్ జరుగుతోంది. ఏ స్థానంలో ఎవరు విజేతలనేది తేలడానికి మరికొన్ని గంటల సమయం పట్టే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ అధికారికంగా ప్రకటన వెలువనుదంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇప్పటి కొన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. ఉత్తరాంధ్ర, నల్లగొండ–ఖమ్మం– వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థులు గెలుపు సాధించారు. ఉత్తరాంధ్రలో గాదె శ్రీనివాసులునాయుడు సత్తాచాటగా, నల్లగొండ–ఖమ్మం–వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీపాల్ రెడ్డి గెలుపొందారు.అయితే తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో కొమురయ్య గెలిచారు.మరి కాసేపట్లో అధికారికం గా ప్రకటన వెలువడనుంది. ఉదయం 8 గంటల నుంచి జరుగుతున్న ఓట్లలెక్కింపు ఉత్కంఠ గా కొనసాగుతోంది. రెండు రాష్ట్రాల్లో మొత్తం 6 ఎమ్మెల్సీలకు సంబంధించ కౌంటింగ్ జరుగుతోంది..

# ట్రాంప్ ప్రకటనతో ఊపు

**క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు**

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.26 లక్షల కోట్లను చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వులుగా ఉంచాలనుకొంటున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. ఈమేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ క్రిప్టో వ్యూహాత్మక రిజర్వులు ఏర్పాటుచేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ రిజర్వుల్లో ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్(సోలాన,), ఏడీఏ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్‌కాయిన్, ఎథర్‌ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిప్టోలపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసిన సమయంలో కాయిన్ల పేర్లను ప్రస్తావించలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడి ప్రకటన వెలువడిన వెంటనే ఐదు క్రిప్టో కరెన్సీల విలువ దూసుకెళ్లింది. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సిఉంది. ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్, ఏడీఏ విలువ 62శాతం పెరగ్గా.. బిట్‌కాయిన్, ఎథర్ విలువ 10శాతానికి పైగా ఎగసింది. వాస్తవానికి బిట్‌కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిప్టోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బైడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచివేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్‌కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే.. క్రిప్టోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన చట్టాలు, నిబంధనలు తయారుచేయనుంది.

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సంచలన సవాల్
- రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేస్తారా?
- ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్
- ఎస్ఎల్బీసీ సకాలంలో పూర్తి చేయకనే ప్రమాదం
- ప్రాజెక్టు పనులు ఆలస్యమవటానికి కేసులు వేసింది మీరుకాదా?
- బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందనటం జోక్ ఆఫ్ ద మిలీనియం.
- ఎస్ఎల్బీసీ వద్దకెళ్లకుండా ఎన్నికల ప్రచారానికెళ్ళింది నిజంకాదా?
- పచ్చి అబద్ధాలు, నోటికి వచ్చినట్టు కారుకూతలు బంద్ చెయ్
- ప్రభుత్వం వైఫల్యాల్ని జరగబోయే అసెంబ్లీలో ఎండగడతాం



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** ఎస్ఎల్బీసీ సకాలంలో పూర్తి చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టన్నెల్ పనులు జరగలేదని సీఎం రేవంత్ నిరూపించాలని అన్నారు. ఒక వేళ ఆయన చెప్పిందే నిజమని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లేని పక్షంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు.ఎస్ఎల్‌బీసీ విషయంలో రేవంత్‌కు చిత్తశుద్ధి లేదని, ప్రమాదం జరిగి 10 రోజులు గడుస్తున్నా గల్లంతైన వారి ఆచూకీ కనిపెట్టలేకపోయారని అన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను త్వరలో జరగబోయే అసెంబ్లీ లో ఎండగడతామని తెలిపారు. మోకాలికి, బోడి గుండుకు ముడేసి మోసగించడం రేవంత్‌కు అలవాటేనని వైఫల్యాల నుంచి దృష్టి మరల్చడం వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తన సన్నిహిత మిత్రుడి కూతురు పెళ్లికి అబుదాబి వెళ్లిన మాట వాస్తవమేనని క్లారిటీ ఇచ్చారు నోరు ఉంది కదా? అని ఏది పడితే అది మాట్లాడితే చెల్లదని సీఎంపై హరీశ్ రావు ఫైర్ అయ్యారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య డైలాగ్ వార్ కొనసాగుతోనే ఉంది. ఆదివారం వనపర్తి సభలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ సకాలంలో పూర్తి చేయపోవడం వల్లే ప్రమాదం జరిగిందని సీఎం వ్యాఖ్యనించారు. 8 మంది ప్రాణాలు పోయానని ఆ పాపం కేసీఆర్ దేనని విమర్శించారు. నిరుద్యోగులకు అవకాశం కల్పించకుండా కేసీఆర్ తనతో పాటు కొడుకు, కూతురు, అల్లుడు బంధువులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని కామెంట్ చేశారు. కృష్ణానదిలో తెలంగాణ నీటివాటా తేల్చకుండా ఆంధ్రాకు తరలించేలా సంతకాలుచేసింది కేసీఆర్‌అని, ఆ పాపంవల్లే పాలమూరుప్రాజెక్టులు పడావు పడ్డాయని ఫైర్ అయ్యారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగినప్పుడు హరీశ్ రావు దుబాయ్ లో దావత్ చేసుకోలేదా అని అన్నారు. ఆయన పాస్‌పోర్టు ఒకసారి బయటపెట్టాలని లేకపోతే తాను ఆ వివరాలు బయటపెతానంటూ సీఎం రేవంత్ రెడ్డి హరీశ్‌కు చుకలంటించారు. కాంగ్రెస్ మంజూరు చేసిన ప్రాజెక్టుల్ని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని రేవంత్ అనడం జోక్ ఆఫ్ ద మిలీనియం. ఒకవైపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు అడ్డుకోవడానికి కేసుల మీద కేసులు వేసి ఆలస్యమయ్యేటట్టు చేసింది మీ కాంగ్రెస్ నాయకులు కాదా? మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతిక పరమైన విషయాలు నిర్లక్ష్యం చేసి ఆదరబాదరగా ఎస్ఎల్బీసీ పనులు పరిగెత్తించారు.

**ప్రమాదంపైసిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు**

నిజాయితీ ఉంటే ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు, కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యు కుహరంలోకి నెట్టారు. వారి ప్రాణాలు బలితీసుకొని ఇప్పుడు కుహనా ఏడ్పులుఏడుస్తున్నారు. నిజాయితీ ఉంటే ఎస్ ఎల్ బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణజరిపించు! దోషులు ఎవరో తేల్చు? పచ్చి అబద్ధాలు, పిచ్చిసెంటిమెంట్లు నోటికి వచ్చినట్టు కారు కూతలు బంద్ చెయ్. వొర్లితే పనులు కావు ఒళ్ళు వంచి పని చేస్తే పనులవుతాయి. 15 నెలలు ఐనా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం.

**ఎస్ఎల్బీసీ వద్దకెళ్లకుండా ఎన్నికల ప్రచారానికెళ్ళింది నిజంకాదా?**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ కూతురు పెండ్లికి దుబాయ్ వెళ్లిన తనపై విలసాలు, విందులకోసం వెళ్లానని అభాండాలు వేయడం ఆయన నీచత్వానికి పరాకాష్ట అని నిప్పులు చెరిగారు.రేవంత్‌రెడ్డి ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలానికి వెళ్లకుండా ఓట్లకోసం హెలికాప్టర్‌లో ప్రచారానికి పోయింది వాస్తవం కాదా?హెలికాప్టర్ లేదనే కారణంతో నీటిపారుదల శాఖ మంత్రి ఘటనా స్థలానికి వెళ్లకుండా ఇంట్లో ఉన్నది నిజం కాదా? అంటూ హరీశ్ రావు ఆగ్రహం వెలిబుచ్చారు.

# అంగరంగ వైభవంగా ఆస్కార్ పండగ

మొదటిపేజీ తరువాయి..

సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకుగానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఏ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమి అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమోలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లిపోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా–2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃబిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు.

# మోదీ మంచోడు! కిషన్ రెడ్డి చెడ్డోడు!!

మొదటిపేజీ తరువాయి..

అర్థం కాక కాంగ్రెస్ నేతలు కూడా అయోమయానికి గురవుతున్నారు.

**రేవంత్ మాట తీరులో మార్పు ఎందుకు**

రేవంత్ రెడ్డి గతంలో బీజేపీ, బీఆర్ఎస్ లను సమానంగా విమర్శించేవారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం కన్నా కేంద్ర నాయకత్వాన్నే ఎక్కువగా టార్గెట్ చేసేవారు. కానీ ఇప్పుడు రాష్ట్ర నాయకత్వం అదీ కూడా కిషన్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నారు.కిషన్ రెడ్డి కేంద్ర రాజకీయాల్లోబిజీగాఉండితెలంగాణ రాజకీయాలపై దృష్టి పెట్టడం లేదు. వీకెండ్ లోమాత్రంవచ్చిరాజకీయాలు చేస్తున్నారు. రేవంత్ సర్కార్ పై తీవ్రమైన విమర్శలు చేయలేదు. కానీ రేవంత్ కు అంతర్గతంగా ఏ సమాచారం తెలిసిందో? కానీ ఆయనపై విరుచుకుపడుతున్నారు. తన కాళ్లమధ్యకట్టెలుపెడ్తున్నారని పెడుతున్నారని అంటున్నారు.

# కరోనా కన్నా కాంగ్రెస్ డేంజర్

మొదటిపేజీ తరువాయి..

అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్థాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# 8న ఊరూరికి వెళ్తాం

మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంనటే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

# ఏపీనే ఎక్కువగా నీళ్ల దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటా మని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం



తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# ఎమ్మెల్సీ పేర్ల కోసమేనా..?

మొదటిపేజీ తరువాయి..

అనివార్యం.కాంగ్రెస్‌కు మద్దతుగాఉన్నపదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంఐఎం ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తే మరో సీటు కాంగ్రెస్ ఖాతాలోకి వెళుతుంది. లేకుంటే ఒక టికెట్ కోసం పోటీ జరుగుతుంది

**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు కోసం తీవ్ర పోటీ?**

ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ టికెట్ల కోసం ఇరు పార్టీలో తీవ్ర పోటీ ఉంది. కాంగ్రెస్‌కు ఒక టికెట్‌కు ఐదుగురు పోటీ పడుతుండగా, అదే స్థాయిలో బీఆర్ఎస్ టికెట్ కోసంపోటీ నెలకొంది.ఇక్కడటికెట్ దక్కితే చాలు గెలుపు ఖాయం కానున్న నేపథ్యంలో టికెట్ దక్కించుకోవడానికే నేతలు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు.

**ప్రాధాన్యత సంతరించుకున్న సీఎం ఢిల్లీ టూర్**

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులకు, పార్టీ నేతలకు కలవడానికి ఢిల్లీ కి వెళ్లారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సీఎం ఢిల్లీ వెళ్లడంపై పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్సీ టికెట్ల విషయంపై అధిష్ఠానంతో చర్చించనున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కరీంనగర్‌లో చెల్లని ఓట్ల కలకలం!

మొదటిపేజీ తరువాయి..

చెప్పాల్సిన టీచర్లు, ఉన్నత చదువులు చదివిన పట్టభద్రులకుఓటువేయరాకపోవడం ఏంటనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**14 మంది సభ్యులకు సున్నా ఓట్లు**

నల్గొండ–వరంగల్– ఖమ్మం స్థానానికి జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కౌటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. 15వ రౌండ్ పూర్తయ్యేసరికి 14 మంది అభ్యర్థులకు కేవలం సున్నా ఓట్లు నమోదయ్యాయి. దీంతో ఈ 14 మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు.ద

# తెలంగాణ సీఎం రేవంత్ మార్పు తథ్యం!

మొదటిపేజీ తరువాయి..

లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలను గంగలో కలిపారని ఆరోపించారు. రైతులను సైతం వేధిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డిని గద్దె దింపేందుకే కింద నెగిటివ్ అయ్యేలా మంత్రులు బిహేవ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఏం జరిగేది? ఎవరికీ తెలియదని కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలిగా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆమె తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఆ క్రమంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ముఖ్య నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 4-3-2025

03



# ఎస్ఎల్ బి సి సంఘటనపై గత ప్రభుత్వంపై నింద మోపడం సిగ్గుచేటు: కేటీఆర్

కూకట్ పల్లి మార్చి 3 నీలగిరి వార్త



ఎస్ ఎల్ బి సి లో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని ముఖ్యమంత్రి 12 కిలో మీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్ పై నిందలు వేయడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా వాక్యానించారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గం అని ఆయన అన్నారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాక ముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రి కి తాకుతోందని మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లు అయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అని ఆయన అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారు అని ఆయన ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేళ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేదు అని రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. అన్నారు.చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదు. ఈ "డ్యామేజ్ డైవర్షన్" కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు అని బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా వాక్యానించారు.

# దుండిగల్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కూకట్ పల్లి మార్చి 3 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి బోనాల జాతర కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ పెద్దమ్మతల్లి చల్లని కృపా కటాక్షాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో సుఖ శాంతులతో జీవించాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. దేవాలయం నుండి బయటకు వచ్చిన అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆహ్వాన పత్రికలు అందజేశారు దీనికి ఎమ్మెల్యే తప్పకుండా హాజరవుతానని వారికి హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టనున్న తెలంగాణ సర్కార్

### నిరుద్యోగ యువతకి ఉపాధి కింద రెండు లక్షల ఆర్థిక సహాయం



కూకట్ పల్లి మార్చి 3 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తెలంగాణ సర్కార్ మరో కొత్త పథకానికి రూపకల్పన చేసేందుకు సిద్ధమైంది. అందుకుగాను నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ 2 లక్షల రూపాయల వరకు బ్యాంకు రుణాలను అందించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నారు ఈ పథకానికి ముందుగానే దరఖాస్తులు స్వీకరించి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీన ఈ కొత్త పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అంబేద్కర్ జయంతి రోజున శ్రీకారం చుట్టే ఈ పథకానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు బ్యాంకుల ద్వారా రుణా సదుపాయం కల్పించనున్నారు. వీరికి ప్రస్తుతం 3000 కోట్ల రూపాయలతో వివిధ కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుండగా ప్రభుత్వం మరో పథకంతో ముందుకు వచ్చింది అందుకు సంబంధించిన మార్గదర్శకాలను సిద్ధం చేస్తుంది. అర్హుల ఎంపిక రుణాల మంజూరు త్వరలో చేపట్టనున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత ఆర్థికంగా స్థిరపడేందుకు స్వయం ఉపాధి పథకాలు ఉపయోగపడతాయని ఈ పథకాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. 50వేల రూపాయలు లక్ష రూపాయలు రెండు లక్షల రూపాయల వరకు ఈ పథకం లో మంజూరు చేయనున్నారు. దీనికి ప్రభుత్వం రాయితీ మార్జిన్ మనీ అందించే బ్యాంకుల ద్వారా రుణ సాహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం చిన్న తరహా పరిశ్రమలు వ్యాపారాల ఏర్పాటు లో అవకాశం కల్పించనున్నారు. ఈ పథకానికి రాష్ట్రంలోని మహిళలు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా వీలు కల్పించారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువతకు మంచి మార్గం సుగమం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేఖ్ సలాంకి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతీ తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొత్తగాడి రెసిడెన్షియల్ బాలికల వసతి గృహంలో దారుణం

**టీచర్ స్రవంతి వేధింపులకు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన పదవ తరగతి విద్యార్థిని. ఎం. తబిత**

**పలుమార్లు టీచర్స్ స్రవంతి అమ్మాయిని చులకన చేసి మాట్లాడడంతో మనస్థాపం చెంది బిల్డింగ్ పైనుంచి దుంకి కాల్ ఫ్యాక్టర్ చేసుకోవడం జరిగింది.**

**వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లిన స్కూల్ సిబ్బంది**

**మీ కుటుంబ సభ్యులకు చెప్తే నిన్ను ఎక్కడ చదవకుండా చేస్తామని ప్రిన్సిపల్ బెదిరింపులు**

**నా కూతురికి న్యాయం చేయాలంటూ తల్లిదండ్రుల ఆవేదన**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి







వికారాబాద్ జిల్లాలోని కొత్త గడి రెసిడెన్షియల్ బాలికల వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న మర్పల్లి మండలం కొట్లాపూర్ గ్రామానికి చెందిన ముక్క గళ్ళ తబిత అనే విద్యార్థిని గత ఐదవ తరగతి నుంచి కొత్తగాడి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు . గత కొంతకాలంగా ఉపాధ్యాయులను స్రవంతి అనే టీచర్ అమ్మాయిని ఘోరంగా అవమానించడం జరుగుతుందని విద్యార్థిని పేర్కొన్నారు. టీచర్ స్రవంతి పదేపదే విద్యార్థిని నీది బ్యాడ్ క్యారెక్టర్ అంటూ నింద వేస్తూ హాస్టల్లోని తన తోటి విద్యార్థులు ముందు విద్యాబుద్ధులు చెప్పవలసిన టీచర్లే అవమానించడంతో ఆ అవమానం భరించలేక ఒక విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు నుంచి దుంకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పూర్తి వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కొట్లపూర్ గ్రామానికి చెందిన . ముక్క గళ్ళ తబిత (15) జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్త గడి హాస్టల్లో పదవ తరగతి చదువుతుంది ఈ అమ్మాయిని బాడ్ క్యారెక్టర్ అంటూ విద్యాబుద్ధులు నేర్పవలసిన టీచర్లే తన తోటి విద్యార్థుల ముందు అవమానించడం జరిగిందని ముఖ్యంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అయినటువంటి స్రవంతి టీచర్ ఘోరంగా అవమానపరిచిందని విద్యార్థిని ఆమె తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన గత ఫిబ్రవరి నెల 24వ తారీఖు సోమవారం జరిగింది ఈ సందర్భంగా బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ నేను ఏ తప్పు చేయకపోయినా వైస్ ప్రిన్సిపాల్ అయినటువంటి స్రవంతి టీచర్ నన్ను బ్యాడ్ అంటూ అవమానపరుస్తుందని కన్నీళ్లు పెట్టుకున్నారు . ఈమధ్య జరిగిన ఫేర్వెల్ కార్యక్రమంలో సందర్భంగా నేను పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో బైపీసీ గ్రూప్ తీసుకొని పెద్దయ్యాక వెటర్నరీ డాక్టర్ను అవ్వాలని అనుకున్నాను అని చెప్పగా అందుకు స్రవంతి టీచర్ నీ మొహానికి డాక్టర్ అవుతావా ఏదో మెడికల్ షాప్ పెట్టుకొని బతుకు అని చిన్నతనంగా మాట్లాడిందని ముందు అవమానించింది ఈ కారణంగానే బతుకు పై విరక్తి చెందడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నానని గత ఫిబ్రవరి నెల 24వ తారీఖు హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు నుంచి దింపడం జరిగిందని తెలిపింది ఫ్యాక్చర్ అయింది దాంతో స్టాఫ్కి ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ ఆత్మహత్య ప్రయత్నం . చేసింది అంతే ట్రీట్మెంట్ కు ఇబ్బంది అవుతుందని పోలీస్ కేసు అవుతుందని కాబట్టి మెట్ల పైనుంచి జారిపడి అంటే చెప్పాలని టీచర్లే తప్పుతో పట్టించాలని చెప్పింది. ఆ తర్వాత తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలుస్తుంది ఇన్ని రోజులు వికారాబాద్ లోని మహావీర్ ఆసుపత్రిలో తన కూతురికి చికిత్స చేయించి సర్జరీ చేయించడం జరిగిందని పేర్కొన్నారు రోజు కష్టం చేస్తేనే డొక్కాడని పరిస్థితి మాదని కుటుంబీకులు చాలా దుఃఖంలో మునిగిపోయారు పేద కుటుంబం మీద మాకు లక్షల పైన ఖర్చు అయ్యాయని తల్లిదండ్రులు ముక్క గళ్ళ యాదయ్య ముక్క గళ్ళ రానమ్మ కన్నీళ్లు పెట్టుకున్నారు మా కూతురు ప్రాణం పోయి ఉంటే ప్రాణం కట్టించేవారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు కావున జిల్లా కలెక్టర్ స్పందించి మా కూతురి ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారణమైన టీచర్ స్రవంతి పై వెంటనే చట్టం పురమైన చర్యలు తీసుకోవాలని ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని హాస్టల్ నుండి ధర్నాకు దిగారు వీరికి ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సంఘాల నాయకులు మద్దతుగా నిలిచి ధర్నా చేయడం జరిగింది ఘటన స్థలానికి వచ్చిన పోలీసులు పోలీస్ స్టేషన్కు వచ్చి బాధితులపై ఫిర్యాదులు చేస్తే తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు వారిని పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు ఇదిలా ఉంటే విద్యార్థిని ఆత్మ హత్య కారణమైన వనస్ ప్రిన్సిపల్ సావంత్ టీచర్ మీదేతో మాట్లాడడానికి నిరాకరించిన కళాశాల ప్రిన్సిపాల్ మాత్రం ఈ ఘటనపై నాకు ఎలాంటి సమాచారం లేదని కేవలం అమ్మాయి కాలుజారి కింద పడిందని మాత్రమే నాకు చెప్పారని చెప్పడం విశేషం .

**వివాదాలకు కేరాఫ్ అడ్రస్గా కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్**

జిల్లాలోని అనేక రెజినేషన్ హాస్టల్లు కేజీబీవీలు ఎస్సిఐ ప్రభుత్వ ఆస్తులు ఉన్నప్పటికిని జిల్లా కేంద్రంలోని కొత్తగా డిజిటల్ గర్ల్స్ హాస్టల్లో మాత్రం వివాదాల తీరపుగా మారిందని గతంలో ఒక విద్యార్థిని అనుమాన స్పందనంగా చనిపోవడంతో అప్పుడు కూడా అమ్మాయి తల్లిదండ్రులను వచ్చి హాస్టల్ నుండి ధర్నాకు దిగారు ఆ తర్వాత ఇదే హాస్టల్లో పరిశుభ్రతగా సరిగా లేదని కారణంగా హాస్టల్లో ఉన్న దాదాపు అందరి విద్యార్థులకు జాండిస్ వ్యాధి వచ్చి రాష్ట్రంలో సంచలనం అయిందని అయినా కూడా ఈ హాస్టల్ పై ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే మరోసారి తబిత అనే పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య ఆత్నం చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ హాస్టల్ పరిస్థితి పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల రాక్షసులు లాగా ప్రవర్తించడం వారికి మానసికంగా అవమానపరచడం ఇష్టం వచ్చినట్లుగా కొట్టడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సదర్ హాస్టల్లపై ఉన్నత అధికారులు దృష్టి పెట్టి తప్పు చేసే వారిపై వెంటనే సస్పెండ్ వెయిట్ వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఈ ఘటనపై స్పీకర్ స్పందించి ఇలాంటి ఘటనలు పునరుద్ధం కాకుండా చూసుకోవాలని అన్నారు

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి తో మాట్లాడుతూ ఇలాంటి పనులు మళ్ళీ ఒకసారి చేస్తే సస్పెండ్ చేయడం జరుగుతుందని ఇప్పటివరకు అమ్మాయికి అయిన మెడికల్కు సంబంధించిన ఖర్చులు మొత్తం మీరే భరించాలని అదేవిధంగా మరొక రెండు నెలలు అమ్మాయికి బెడ్ రెస్ట్ ఉంటది కాబట్టి పూర్తి మెడికల్ సంబంధించి ఖర్చులు మీరే ఇవ్వాలని గట్టిగా చెప్పడం జరిగిందని. పేర్కొన్నారు స్పీకర్ స్పందించడంతో కుటుంబ సభ్యులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా నేను చూసుకుంటానని మాజీ వైస్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, అండగా నిలవడంతో కుటుంబ సభ్యులు వెన్ను తిరిగారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు మొత్తం పూర్తి ఖర్చులు ఇప్పటివరకు ఎంత అవుతుంది మొత్తం అమ్మాయి కోలుకునే సరికి ఇంత ఖర్చవుతుందో చూసుకొని నాకు చెప్పాలని రమేష్ కుమార్ పేర్కొనడం జరిగింది.

# నిర్లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు

**- ప్రమాదపు అంచున విద్యుత్ స్తంభం..**

**- పట్టించుకోని అధికారులు..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డులో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. నిత్యం తాహసిల్దార్ కార్యాలయంతో పాటు గడికోట, ప్రధాన ఆలయాలకు వెళ్లే దారిలో ఒక విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ అధికారులు విషయం తెలిసిన విద్యుత్ స్తంభాన్ని తొలగించడంలో పట్టించుకోవడం లేదు. ప్రతిరోజు వందలాదిమంది ప్రయాణికులు ఇదే దారిలో ప్రయాణిస్తున్న ప్రమాదం అని తెలిసిన అదికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభం తుప్పు పట్టి ఉన్న విద్యుత్ స్తంభంను చూసి ప్రజలు భయపడుతున్నారు. ఎప్పుడు ఈ విద్యుత్ స్తంభం కూలుతుందో, ఎవరిపై పడుతుందో అని ప్రయాణికులు అటుగా చూసిన వారికి గుండె నిబ్బరంతో ప్రయాణం చేస్తున్నారు. తహాసిల్దార్ కార్యాలయం ముందు ప్రమాదపు అంచున విద్యుత్ ఇనుప స్తంభం ఏ సెకనులో విరిగి పడుతుందో అని భయాందోళనలో వాహనదారులు, గ్రామాల ప్రజలు, ప్రతిరోజు చూస్తూనే నిర్లక్ష్యంతో పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న అధికారులు. వేసవికాలం కావడంతో వడగాల్పులు, వడగళ్ల వర్షాలు పడిన విద్యుత్ స్తంభం విరిగిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం పొంచి ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి వెంటనే మరమ్మత్తులు చేయాలని వాహనదారులు, గ్రామాల ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారుల ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా స్పందిస్తారో లేదో విద్యుత్ శాఖ అధికారులకు తెలియాలి.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య విజయం

**మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందిన బీజేపీ అభ్యర్థి**

**కొద్ది సేపట్లోఅధికారికంగా ప్రకటన చేయనున్న ఆధికారులు**

బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త



ఆదిలాబాద్–నిజామాబాద్– కరీంనగర్–మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ఘన విజయం సాధించారు.మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. కాసేపట్లో విజేతను అధికారికంగా ప్రకటిం చనున్నారు. బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మల్క కొమురయ్యకు తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టీయూటీఎఫ్ మద్దతు పలికాయి. కొమురయ్య గెలుపునకు తీవ్రంగా కృషిచేశాయి. మల్క కొమురయ్యకు 12,959 ఓట్లు పోలయ్యాయి. మరోవైపు.. నల్లగొండ – ఖమ్మం – వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించారు. యూటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. కాసేపట్లో ఈ విజేతను కూడా అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి చివరి వరకూ పోటీ ఇచ్చారు. నర్సిరెడ్డి తర్వాతి స్థానంలో స్వతంత్ర అభ్యర్థి హర్షవర్ధన్, మరో స్వతంత్ర అభ్యర్థి పూలరవీందర్ ఉన్నారు. ఇక ఐదో స్థానంలో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డి నిలిచారు.

# ఆర్యాణి సకల కళా వేదిక వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

### పురస్కార గ్రహీతగా ప్రముఖ రచయిత రజనీ కాంతాచార్యులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి , నీలగిరివార్త

హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం సాయంత్రం జరిగిన శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలు సందర్భంగా,ప్రముఖ రచయిత రజనీ కాంతాచార్యులను జాతీయస్థాయి విశ్వశాంతి ఉగాది పురస్కారం 2025 బంగారు పతకం, హస్త భూషణం,బుద్దుడు మెమెంటో, ప్రశంసా పత్రం,శాలువా తో ఘనంగా సన్మానించి పురస్కారం ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ప్రజావాణి లో (52) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్‌లో హెల్త్ క్యాంప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ బిసి కాలేజ్ బాయ్స్ హాస్టల్ నందు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు సుమారు 95 మంది విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇచ్చారు ప్రస్తుత పరిస్థితులలో హాస్టల్లో విద్యార్థుల్లో ఎక్కువ శాతం దురద మరియు గొంతు సమస్యలు ఉన్నాయని వాటికి తగిన టాబ్లెట్స్ వాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే లక్ష్మీనారాయణ మరియు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ విక్రమ్ సూపర్వైజర్ శోభరాణి ఆశ వర్కర్లు కవిత శ్యామల తదితర సిబ్బంది హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో పుత్ర కామేష్టి సత్య సంతాన పూజ కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీ సంకష్టహర మహా గణపతి క్షేత్రంలో వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు యజ్ఞం సంపత్ కుమార్ శర్మ, రమాకాంత్ శర్మ, పవన్ శర్మ, వంశి శర్మ, అరవింద్ , భరద్వాజ్, సతీష్ పాండే, సందీప్ పాండే, రమేష్ జోష్, సేనాపతి, సంజీవరావు ఆధ్వర్యంలో పల్గుణ శుద్ధి చతుర్థి సంత చతుర్థి ప్రతి సంవత్సరం ఇదే రోజున ఈ పుత్ర కామేష్టి సత్యసంతాన పూజ గత 15 సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తుందని, ఈ వ్రతం వల్ల చాలామంది దంపతులు సంతానాన్ని పొందుతున్నట్లుగా విశేష ప్రాచుర్యం ఉందని. ఈరోజు కూడా 121 మంది దంపతులచే పుత్ర కామేష్టి వ్రతంలో పాల్గొనడం జరిగిందని వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుతారి అంజయ్య, ప్రధాన కార్యదర్శి బొంబోతుల రవీందర్ గౌడ్, కోశాధికారి విశ్వంగుప్త కార్యవర్గ సభ్యులు మరియు భవాని గ్రహ మండలేశ్వర సేవా కమిటీ బృందం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటా

**ఘనంగా మాజీ కౌన్సిలర్ వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు**

**మెదక్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ**

**వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 03:

మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మెదక్ పట్టణ మాజీ కౌన్సిలర్ అరునార్తి వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో మిత్రులు,శ్రేయోభిలాషు లు,ఆత్మీయుల సత్కారాల నడుమ ఘనంగా నిర్వహించా రు.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై వెంకటరమణకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకంతో పని చేసే ప్రతి నాయకులకు,కార్యకర్తలకు మైనం పల్లి కుటుంబం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు,పార్టీకి సేవ చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు.వెంకటరమణ బర్త్ డే సందర్భంగా మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు దగ్గర నుంచి వెంకటేశ్వర గార్డెన్ వరకు భారీగా బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీలో మెదక్,నిజాంపేట్,శంకరంపేట్, హావేలి ఘనపూర్, పాపన్న పేట్ మండలాల నుంచి వందల మంది యువకులు పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గణపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు వీరేశం,నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాగి అశోక్, బొద్దుల కృష్ణ,వసంత్ రాజ్, గంగాధర్, సంఘ శ్రీకాంత్ ,సుభాష్ చంద్రబోస్, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు, నాయకులు,కార్యకర్తలతో పాటు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ గ్రామం చీర్లవంచ ఆ అర్ అండ్ ఆర్ కాలనీ గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు మాట్లాడుతూ 3 నెలల పెండింగ్ వేతనాన్ని వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు విధానం రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గౌరవ సుప్రింకోర్టు చెప్పిన విదంగా 26 వేల కనీస వేతనం చెల్లించాలని ఈఎస్ఐ పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాదభిమా సౌకర్యం 20 లక్షలు ఇవ్వాలనిప్రతి జీపీ లో ఉన్న ట్రాక్టర్‌లకు ఇన్సూరెన్స్ కల్పించాలని నూకలమర్రిలో ట్రాక్టర్ పై నుండి పడి చనిపోయిన కార్మికునికి 5 లక్షల హామీని అధికారులు మాట నిలుపు కోవాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.ట్రాక్టర్ లకు ఇన్సూరెన్స్ ఉన్నట్లయితే ఆ కార్మికునికి ఇన్సూరెన్స్ డబ్బులు ఉపయోగ పడేవని అన్నారు సంబంధిత మంత్రి సీతక్క జీపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేములవాడ శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ గౌరవ ఆది. శ్రీనివాస్ జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు 3 నెలలవి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా కన్వీనర్ దుంద్రపెల్లి రవీందర్ మండల కార్యదర్శి తాళ్లపల్లి.రాములు ఈసరి. దేవయ్య గుడికందుల.రమేష్,కురుమ.గున్నయ్య కాసన్న రాయనర్సు చిట్యాల రాజయ్య తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ తెలంగాణ రక్తదాన కార్యక్రమాలు అభినందనీయం

**- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు ఐవిఎఫ్ కే గర్వ కారణం..**

**- ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్..**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహాము ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 22 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఈ ఘనతను సాధించిన మొట్ట మొదటి సంస్థగా భారతదేశంలో నిలపడం అభినందనీయమని హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ అన్నారు.

ఈ విజయానికి కారకులైన తెలంగాణ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ఎర్రం చంద్రశేఖర్ లను అభినందించి సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఇప్పటివరకు ఏ సంస్థ సాధించినటువంటి రికార్డును తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయడం ద్వారా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం జరిగిందని,చిన్నారుల ప్రాణాలను కాపాడు కోసం ఇప్పటివరకు 4500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా సికిల్ సెల్ సొసైటీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలకు అందజేయడం సాధారణ విషయం కాదని సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత

**సంతోషిమాత ఆలయంలో కన్నులపండువగా జీవ ధ్వజ యంత్ర పునః ప్రతిష్ఠ కార్యక్రమం**







నీలగిరి వార్త, సూర్యాపేట:-

దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో నూతన జీవధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహ భాషణం చేశారు. మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామస్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని, వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు కళాన్యాసం, కళా హెూమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహాదాశీర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి, దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ విందు వేడుకలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్



నిలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గణేష్ బోర్వేల్ నిర్వాహకులు బోండ్ల సాయిలు ముఖ్య అనుచరుడు, అత్యంత సన్నిహితులు అయినటువంటి అంబర్ సింగు తన సోదరుడి లచ్చిరాం వివాహ విందు వేడుక లింగంపేట్ మండలం పర్మల్ల తాండా లో బహు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ విందు వేడుకలో ఆహ్వానం మేరకు పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, వెల్లుట్ల సంతోష్ కుమార్ మరియు జర్నలిస్టు సంతోష్ తదితరులున్నారు...

## చేనేత వస్త్రాన్ని ధరించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఇది అనుసరిస్తూ వస్తున్నాం



ఈ వస్త్రాలు..చేనేత కార్మికుల కళా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తూ, వారి నాణ్యమైన పని తీరును కనబరుస్తూ ఎంతో సౌకర్యంగా ఉంటాయని నిస్సంకోచంగా వ్యక్తం చేస్తున్నాను.

చేనేత వస్త్రాలు దరిద్దాం - మన నేతన్నకు అండగా ఉందాం.

ఉప్పల శ్రీనివాస్ గుప్త టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియురాష్ట్ర అధ్యక్షుడు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సోమవారం కరీంనగర్ లోని వారి కార్యాలయంలో వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికల గూర్చి బండి సంజయ్ తో చర్చించారు. బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకువెళ్లాలని సూచించారు రాబోయే వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు సైనికుల పని చేయాలని ఆన్నారు.

# ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుంది: మాజీ ఎమ్మెల్యే



కూకట్ పల్లి మార్చి 3 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు మద్దతు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసామని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద సోమవారం ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గ ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంగా ఉన్న సమస్యల పట్ల పలు వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ప్రతి పేదవాని ఇల్లు తడతాయని ప్రతి ఒక్కరికి లబ్ధి చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలుప్రజలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్ లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# సిపిఎంపార్టీ సానుభూతిపరురాలు అలుగూరి వరలక్ష్మి మృతి బాధాకరం

### సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దేవరం వెంకటరెడ్డి




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 03

మునగాల:మండలకేంద్రానికి చెందిన సిపిఐ ఎం సానుభూతి పరురాలు అలు గూరి వరలక్ష్మి(78) అనారోగ్యం తో సోమవారం మృతి చెందారు. పార్టీ నాయకులు దేవరం వెంకట రెడ్డి ఆమె భౌతికాయాన్ని సంద ర్శించి పార్టీ జండాను కప్పి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మృతురాలు వరలక్ష్మి కు టుంబానికి పోరాటాల చరిత్ర కలి గి వుందని కొనియాడారు.ఆమె మామ గారు అలుగూరి వీరనారా యణ పేదల పక్షాన నిరంతరం ప నిచేశారని చెప్పారు.నాటి జమిం దారి వ్యతిరేక పోరాటం లో పాల్గొ ని అనేక నిర్బందాలకు గురైయ్యా రని గుర్తుచేశారు.నాటి నుంచి నేటి వరకు వారి కుటుంబం పార్టీకి అంకితమై పని చేస్తున్నారని తెలి పారు.అలుగూరి కుటుంబం చివరి వరకు కరుడు కట్టిన కమ్యూనీ ష్టులుగా నిలిచి మంచి పేరు ను సంపాదించుకున్నారని గుర్తు చే శారు.వరలక్ష్మీ మృతి పార్టీ ప్రజా సంఘాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు.వారి కుటుంబా నికి సానుభూతి తెలిపారు. పార్టీగ్రామశాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న,గడ్డం వినోద్, మహిళా సంఘం నాయకురాలు వుప్పుల పిచ్చమ్మ,మృతు రాలి కుమారులు అలుగూరి నా రాయణ, అలుగూరి హరినాద్ బాబు, అలుగూరి గిరిబాబు, అల్లుడు మహేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

కరీంనగర్, మార్చి 3 (నీలగిరి వార్త):




నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, ఉమీద్ ఎన్జీవో ఆద్వర్యంలో సోమవారం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంని ప్రారంభించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జెవి రాజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవలని తెలి యజేశారు. టిఎస్కే సి కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం 25 రోజులు ఉంటుందని ఇందులో లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టీఎస్ కే సి ఎఫ్ టి యం రాజేందర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ లు పాల్గొన్నారు.

# కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్ను సందర్శించిన మాజీ వైస్ చైర్మన్

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి అండగా ఉంటాం

### వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో టీచర్ వేదింపులు భరించలేక పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి రావడం జరిగింది. అందుకు వెంటనే స్పందించిన ఆయన విద్యార్థిని పరిస్థితి ఎలా ఉంది, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి గల కారణాలు ఏంటి అని వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ దగ్గర విద్యార్థిని తల్లిదండ్రులు ధర్నా చేస్తున్నారని తెలియడంతో స్పీకర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ విద్యార్థినితో మాట్లాడి ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా విద్యార్థినితో ఫోన్లో మాట్లాడి మీకు నేను అండగా ఉంటానని, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు.

# గాయకుడు శ్రీ అమ్మత వర్శిణి పౌండర్ స్వరశ్రీ డా. పెట్లు కొండల్‌రావుకు ఘన సన్మానం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఇటీవల జరిగిన శ్రీ స్వరాలు మన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ కల్చరర్స్ ట్రస్ట్ కార్యక్రమంలో అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు చైర్మన్ సింగర్ ఆర్గనైజర్ స్వరశ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు కి మనం ఫౌండేషన్ తరపున ఘన సన్మానం జరిగింది మన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె చక్రవర్తి మాట్లాడుతూ కొండల రావు మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు యాంకర్ మీట్ ది ఓవర్సీస్ డాక్టర్: ధనలక్ష్మి మాట్లాడుతూ నేను యాంకర్ గాను కొండలరావు సింగర్ ఎన్నో వందల కార్యక్రమాలు చేశాము ఆయన సేవా కార్యక్రమాలకు ఎప్పుడు ముందుంటారని ఏ కార్యక్రమానికైనా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారని తెలియజేశారు ప్రతి ఒక్కరితోనూ ప్రతి ఒక్కరిని ఎంతో గౌరవంగా ఆప్యాయంగా పలకరిస్తారని తెలియజేశారు ఈ సన్మానం సత్కారాలు పట్ల కుటుంబ సభ్యులు తోటి మిత్రులు ప్రతి ఒక్కరి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.





# ఎం.ఎన్.కెనాల్ నుండి చివరి ఆయకట్టు సర్దన, జక్కన్నపేట, పోచమ్మరాల్ పంట పొలాలకు నీరు అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 03:

మెదక్ జిల్లాలోని పంట పొలాలకు చివరి ఆయకట్టు ప్రాంతాలు సర్దన,జక్కన్నపేట, పోచమ్మ రాల్ వరకు సాగు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్,మాచారం,రాంపూర్ ఏరియాలో గల ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎం.ఎన్.కెనాల్ కాలువను దానికి సంబంధించిన పిల్ల కాలువల ద్వారా పంట పొలాలకు అందించే సాగు నీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు.

ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు.సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు.ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించా రు.జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని, చెప్పారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ బాధితులకు యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తన స్వంత ఖర్చులతో అందజేత



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి:

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల%శీ% నస్కల్ గ్రామంలో ఎమ్మ రాజ్యం అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది.అట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తీసుకెళ్లగా లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మలవత్ బాబు,సిద్దయ్య రాజు,రవి,స్వామి,నాగరాజు, మల్లేష్,తో పాటు తదితరులు పాల్గొనడం జరిగింది.అలాగే రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చంద్రం అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం రోజు వారి ఇంటి వద్దకు వెళ్లి ఆ కుటుంబానికి 5000



రూపాయలు,25 కిలోల బియ్యం,నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యం,గ్రామస్తులు,యువకులు,మహిళలు లీలా గ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగింది.అలాగే తుజాల శ్రీనివాస్ గౌడ్ కుమార్తె శృతి భనుచందర్ గౌడ్ వివాహ వేడుకలకు హాజరైన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఈ కార్యక్రమంలో ప్రెస్ మిత్రులు,లీలా గ్రూప్ సభ్యులు హాజరు కావడం జరిగింది.

# మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణకు అవార్డ్

### పాల్గొన్న మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ కుమార్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

62 చిత్రాలకు సంగీతాన్ని సమకూర్చి పాటల రచయితగా గాయకుడిగా ప్రతిభను చాటుకుని శ్రేయ ఘోషల్, కుమార్ సాను, ప్రణయ్ కుమార్ లాంటి ఎంతో మంది గాయకులచేత పాడించిన ఘంటాడి కృష్ణకు ఈ అవార్డును అందజేయడం సముచితంగా భావిస్తున్నాను అని మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు.

# మైనార్టీ గురుకుల బాయ్స్ హాస్టల్‌లో ఇఫ్తార్ విందు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ మైనార్టీ బాయ్స్ రెసి డెన్సిల్‌లో సోమ వారం రోజున రంజాన్ మాసం పురస్కరించుకొని ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ విద్యార్థులకు అధ్యాపకులకు విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు విద్యార్థుల వివిధ రకాల ఫ్రూట్స్ ఆహారన్ని విద్యార్థులకు అందజేశారు విద్యార్థులు నమాజ్ చేసి రంజాన్ ఉపవాసాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు సిబ్బంది పాల్గొన్నారు.

# మడేలేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో బిఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజక వర్గంలోని చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జరుగుతున్న శ్రీ మడేలేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూ త్సవం యంత్ర ప్రతిష్టా విగ్రహా ప్రతిష్టా మహెూత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి రజక సంఘం అధ్యక్షులు నేరెళ్ళ బాబు ఉపాధ్యక్షులు మారుపాక పర్శరాం, మాజీ ఎంపీటీసీ కావ్యశ్రీ - బాల్ రెడ్డి, బైరగోని రమేష్, మాజీ సర్పంచులు దుమ్మ అంజయ్య,అంజిబాబు, కనగర్తి సత్తయ్య గంగాధర్, పర్శ రాములు మల్లేశం,శంకర్, విఠల్,సాగర్, బాల లచ్చయ్య, మాజీ ఉప సర్పంచ్ బొడిగే అనిల్ గౌడ్, వినీత్,రాజు, నర్సయ్య, హన్మాండ్లు తదితరులు

# పదవ తరగతి విద్యార్థినిలు అత్యధిక మార్కుల పైనే దృష్టి సారించాలి

**కస్తూర్బా పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ**

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు లయన్ నారాయణ సింగ్ ఆర్థిక సహాయంతో సోమవారం పరీక్ష ప్యాడ్లులో పెన్నులు పెన్సిళ్లు చాకుమారులను అందించారు. ఈ సందర్భంగా దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినిలు విద్య పరమవదిగా చదివి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. లక్ష్య సాధనలో పోటీపడి మంచి మార్కులను సాధించాలని ఆయన తెలిపారు. పోటీ ప్రపంచాన్ని జయించాలంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులే పోటీపడుతున్నారని ర్యాంకులతో పనిలేదని మార్కులతోనే జీవిత తలరాతలను మార్చవచ్చని తెలిపారు. పటిష్టమైనటువంటి పునాదులతో 10వ తరగతి పరీక్షలు జీవితానికి మలుపు తిప్పుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి 100% ఉత్తీర్ణత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల కోసం లైన్స్ క్లబ్ చేస్తున్నటువంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సావిత్రి , ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, దాత లయన్ నారాయణ సింగ్, లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్ ,ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహాన్,పాఠశాల ఉపాధ్యాయులు అరుణా, సుజాత, సునీత,మమత, పాల్గొన్నారు.

# మర్చిపోయిన బ్యాగును మహిళకు అందించిన ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు తన విలువైన బ్యాగును సోమవారం మర్చిపోయింది. కండక్టర్ క్రాంతి, డ్రైవర్ అబ్బాస్ ఆలీ గమనించి భద్రంగా దేవరకొండ డిపోలో అందజేశారు. మిర్యాలగూడ నుంచి దేవరకొండకు వస్తున్న బస్సులో ప్రయాణిస్తున్న మహిళ తన బ్యాగును మర్చిపోయి కొండమల్లేపల్లిలో దిగిందని తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి సోమవారం బాధిత మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులకు బాధిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ డ్రైవర్లను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

# పౌల్ట్రీ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్**



నీలగిరి వార్త హుజూర్ నగర్:

పౌల్ట్రీ రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు... సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్లకు ఒకసారి పౌల్ట్రీ రంగం అతలాకుతలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగాన్ని కూడా వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించాలని డిమాండ్ చేశారు. బర్డ్ ఫ్లూ పేరుతో లక్షలాది కోళ్లు మృతి చెందుతున్నాయని దీనివల్ల పౌల్ట్రీ రంగాన్ని ఏర్పాటు చేసుకున్న రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సన్న చిన్న కారు రైతులు పౌల్ట్రీ ని ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బర్డ్స్ ఫ్లూ వల్లన నష్టపోయిన రైతన్నకి సర్వే చేసి ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, జక్కుల రమణ మహేష్ పాల్గొన్నారు.

# మనవరాలు పెళ్లి నానమ్మ హఠాన్ మరణం

మద్దిరాల నీలగిరి వార్త మార్చి 4



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మనవరాలు పెళ్లి రోజు నానమ్మ మరణించడం జరిగింది మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు కిన్నెర వెంకన్న తల్లి కిన్నెర భద్రమ్మ చికిత్స పొందుతూ సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో తుది శ్వాస విడిచింది భద్రమ్మ కు ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు కాసర్ల వీరమ్మ చాగంటి పద్మ కిన్నెర వెంకన్న కాంగ్రెస్ పార్టీ నుండి వార్డ్ మెంబర్ గా సర్పంచిగా పోటీ చేసిన వెంకన్న కాంగ్రెస్ పార్టీ లో గ్రామంలో చురుకుగా పనిచేస్తున్నాడు చిన్న కొడుకు కిన్నెర అంజయ్య కుమార్తె పెండ్లి సందర్భంగా నూతన పట్టు వస్త్రాలు ధరించి కళ్యాణ మహోత్సవం లో పాల్గొనాల్సిన కొద్ది క్షణాలలో ఒక్కసారిగా కుప్పకూలి పోయినది విషయం గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటీనా సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మరణించినది స్వగ్రామమైన పోలుమల్ల కు తీసుకువచ్చారు భద్రమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మార్పిఎస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రమ్మ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు భద్రమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో రేసు వెంకన్న పాతూరు లింగయ్య గంట నాగార్జున కొడిశాల లింగయ్య పాల్వాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఎస్ డి ఎం ,జెడ్ టి సిగా ఉద్యోగ విరమణ పొందిన గిరిధర్

**శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించి చిత్రపటం బహుకరణ**

**జెడ్ ఎం క్లబ్ మెంబర్ ఇమ్మడి భద్రయ్య**

**దేవరకొండ బ్రాంచ్ మేనేజర్గా పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్న భద్రయ్య**

**మంచి బ్రాంచి మేనేజర్గా పేరుగాంచిన గిరిధర్**

**దేవరకొండ నూతన ఎల్ఐసి భవన ప్రారంభం ఆయనతోనే**

**మంచి ఉద్యోగిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన కె.గిరీధర్**

**ఆయన సేవలను దేవరకొండ బ్రాంచ్ మర్చిపోదు**



జెడ్ ఎం క్లబ్ మెంబర్ ఇమ్మడి భద్రయ్య

దేవరకొండ నీలగిరి వార్త

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఎక్కడ పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్యాలయాలలో సంస్థలలో వారి మన్ననలు సేవలను ప్రజలు తోటి ఉద్యోగస్తులు కొనియాడినప్పుడే ఉద్యోగానికి సార్థకత చేకూరుతుందని దేవరకొండకు చెందిన సీనియర్ ఎల్ఐసి జెడ్ ఎమ్ క్లబ్ మెంబర్ ఇమ్మడి భద్రయ్య అన్నారు. హైదరాబాదులోని బ్రాంచ్ నందు ఎస్డిఎం ,జెడ్ టి సి హైదరాబాద్ నందు ఉద్యోగ విరమణ పొందిన కే . గిరీధర్ ఉద్యోగ విరమణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ దేవరకొండలో పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారని మంచి మేనేజర్ గా పని చేయడంతో పాటు దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాన్ని ఆయన హయాంలోనే ప్రారంభించబడిందని తెలిపారు. ఆయన జీవితం పూర్తిగా సేవా తత్పరతో నిండినదని 1- 12-92 ఏ ఏ ఓ గా ఎల్ఐసి లో ఉద్యోగం సాధించి, 1998 నుండి 2001 వరకు దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేశారని 21- 5 -2021 నుంచి ఎస్డిఎం గా పనిచేసే 28 -2-25 ఉద్యోగ పదవి విరమణ చేసినారని తెలిపారు. ఆయన సేవలను కొనియాడుతూ ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు ఫోటోతో కూడిన ఆల్బమ్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బుడిగ వెంకటయ్య, ఏర్పుల శ్రీనివాస్ యాదవ్, రిటైర్డ్ డివో రాఘవేంద్ర శర్మ లు ఇమ్మడి భద్రయ్యతో కలిసి సన్మానించారు.

# ఎస్. బి. టెక్స్టైల్స్ అండ్ టైలర్స్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్**

**యజమానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్**

**వస్త్ర వ్యాపారం మరింత అభివృద్ధి సాధించాలి**

**ఎస్ .బి. టైలర్గా దేవరకొండ పరిసర ప్రాంతాలలో గుర్తింపు పొందిన బోడ నిరంజన్**

**టైలరింగ్లో బ్రాండ్ ను క్రియేట్ చేసిన నిరంజన్**

**బ్రాండ్ వస్త్రాలకు కేరాఫ్ అడ్రస్ గా ఎస్. బి. టెక్స్టైల్స్ అండ్ టైలర్స్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో అనేక సంవత్సరాలుగా ఎస్. బి. టైలర్ గా టైలరింగ్ రంగంలో తనకంటూ బ్రాండ్ ను క్రియేట్ చేసిన బోడ నిరంజన్ మరొక బ్రాంచ్ తో వస్త్ర వ్యాపార రంగంలోకి అడుగుపెట్టడంతో సోమవారం కోదండ రామాలయం కాంప్లెక్స్లో ఆయన ప్రారంభించిన ఎస్ .బి. టెక్స్టైల్స్ అండ్ టైలర్స్ దుకాణ ప్రారంభోత్సవానికి దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారి అయినా బోడ నిరంజన్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానం చేసి వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ రాము చౌహాన్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారంలో కూడా మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి అదనపు బాధ్యతలు (ప్రింట్ మీడియా )మునిసి అంజన్ కుమార్ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం కోశాధికారి చేరుపెల్లి ఎల్లయ్య పద్మశాలి సంఘం నాయకులు వనం చంద్రశేఖర్ బోడ శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

న్యాయవాదులకు, పోలీసు అధికారులకు న్యాయమూర్తి జిట్టా శ్యాం కుమార్ సూచన ఈనెల 8వ తేదీన హుజూర్ నగర్ న్యాయస్థానాల ప్రాంగణంలో జరగబోతున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ సూచించారు సోమవారం న్యాయవాదులతో పోలీస్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసి సూర్యాపేట జిల్లాలో హుజూర్ నగర్ మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేయడం గర్వకారణమని అదే వరవడిని వచ్చే లోక్ అదాలత్ లో కూడా కొనసాగించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడంతో సత్వర న్యాయం లభిస్తుందని కోర్టులలో పెండింగ్ కేసుల భారం తగ్గిపోతుందని ఆయన తెలిపారు. పోలీసులు న్యాయవాదులు కక్షిదారులను చైతన్యవంతులను చేసి అధిక సంఖ్యలో కేసులు రాజీ కావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాసుల రేణుకా దేవి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, రమణారెడ్డి, నారాయణరెడ్డి, వట్టికూటి అంజయ్య, గొట్టే ప్రశాంత్, కొట్టు సురేష్, కమతం నాగార్జున, పాలేటి శ్రీనివాసరావు, చక్రాల వెంకటేశ్వర్లు, ఎం ఎస్ రాఘవరావు, ప్రదీప్తి, సంధ్య, వెంకట్ రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, భానోతు శ్రీను నాయక్, హుజూర్ నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు పోలీస్ స్టేషన్ ల ఎస్ ఐ లు, న్యాయశాఖ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నవితరణ కార్యక్రమం

**"సామాజికఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు"**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలోఉన్న ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో నరసింహ పురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతుల వివాహావార్షికోత్సవ సందర్భంగా అన్న వితరణ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ,ఇలామావివాహ వార్షికోత్సవసందర్భంగా ఆశ్రమంలో ఉన్నవృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించడం చాలాసంతోషంగా ఉందని.తమఇంట్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలోఉన్న వృద్ధులకు కనీసం ఒకరోజైనా వారి కడుపు నింపటం పరిపాటిగా మారిందని ఇలాంటి కార్యక్రమాలు ఆశ్రమంలో నిర్వహించుకోవడం మానసిక ప్రశాంతత లభిస్తుందని.గత కొంత కాలంగా ఇలాంటి కార్యక్రమాల సందర్భంగా.వారితో కలిసి పంచుకోవడం. వారి కళ్ళల్లో ఆనందంచూడటం.వారి దీవెనలు ఆశీర్వాదాలు పొందడం చాలా సంతృప్తిగా ఉంటుందని ఇలా నిరాధారణకు గురై ఎవరులేని అనాధలకు ప్రతి ఒక్కరు ఇలా స్పందించి. వారి కుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా కనీసం ఒక రోజైనా వారికి మంచి ఆహారాన్ని అందించి అండగా నిలవాలని సంపాదనలో కొంత ఇలాంటి పుణ్యకార్యాలకు సహకరించాలని మానవసేవే మాధవసేవ అన్న పదానికి సార్థకత చేయాలనిఅన్నారు,ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు.వారిబంధువులు నరేష్. గోపి, ఆశ్రమంనిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ,కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డు పొందిన బచ్ ఫన్ ఆక్సఫర్డ్ గ్రామర్ హైస్కూల్, దేవరకొండ




దేవరకొండ నీలగిరి వార్త



దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన బచ్ ఫన్ స్కూల్స్ 1200కు పైగా ఏర్పాటు చేయబడినది. దీని కార్యనిర్వాహన అంతకుండా ఢిల్లీనుండి నిర్వహించబడుతుంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, విద్యుర్థుల విద్యార్థులు సుజనాత్మకత పెంచే విధంగా పాఠ్యాంశాలు రూపొందించబడి అత్యంత విజయవంతంగా నడుపబడుతున్నాయి.

2024 సంవత్సరానికి గాను 1200 పైగా స్కూల్లో మాస్ట్రో వార్డు పోటీలలో పాల్గనగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి 250 పైగా పాఠశాలలు పోటీలో పాల్గొన్నాయి. అందులో 10 పాఠశాలలు మాత్రమే అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. అందులో మన దేవరకొండ బచ్ ఫన్ స్కూల్ కూడా అవార్డు ఎంపిక కావడం జరిగింది. ఈ అవార్డును 01/03/2025 శనివారం రోజున జరిగిన న్యూఢిల్లీ లోని క్రోన్ ప్లాజా కాన్ఫరెన్స్ హాల్లో అవార్డు ఫంక్షన్ ఏర్పాటు చేసి బచ్పన్ స్కూల్ గ్రాండ్ అంబాసిడర్గా నియమించబడిన పద్మ భూషణ్ అవార్డు గ్రహీత సైనా నెహ్వాల్ ప్రముఖ ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి చేతుల మీదుగా అవార్డులు ప్రధానము చేయడం జరిగింది.

చిన్నపట్టణంలోని మన దేవరకొండకు చెందిన బచ్ ఫన్ స్కూల్ ఈ అవార్డు పొంది నందుకు ఎంతో గర్వంగా ఉందని చైరన్ ఇల్లెందుల శ్రవణ్ కుమార్, మేనేటింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపల్ బండారు నిచ్చల తెలిపారు. ఈ అవార్డుతో తమ బాధ్యత మరింత పెరిగిందని విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలతోనే ఈ అవార్డు పొందడం జరిగిందని వారు తెలిపారు. రానున్న రోజులలో తమ బచ్పన్ ఆక్సఫర్డ్ గ్రామర్ హైస్కూల్ను తల్లిదండ్రులు మరియు సమాజం సహాయ సహకారాలతో భవిష్యతలో విద్యార్థులు ఎటువంటి సవాళ్ళనైనా ఎదుర్కొనే విధంగా నూ తన సాంకేతిక పరిజ్ఞానానికి చెందిన ఎటువంటి పోటీ పరిక్షలకైనా ఎదుర్కొనే విధంగా. నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన ఉన్నత ప్రమాదాలతో కూడిన విద్యను అందిస్తామని వారు తెలిపారు.ఈ అవార్డు పొందడం వలన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అందరూ కూడు తమ హర్షాతికేకలను వ్యక్తం చేశారు.

# మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( మాదిగ ఎంఇఎఫ్ ) జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ నెమ్మాది ఉపేందర్



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 03

మునగాల:మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి (ఎమ్మార్పీఎస్) అనుబంధ ఉద్యోగ సంఘం అయిన మాదిగఉద్యోగులసమాఖ్య (మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ -ఎం ఇ ఎఫ్ ) జిల్లాఉపాధ్యక్షులు (వైస్ ప్రెసిడెంట్) గా సూర్యాపేట జిల్లా, మునగాల మండలం,తాడ్వాయి గ్రామవాసి,..మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల తాడ్వాయి తండా ప్రధానోపాధ్యాయులు డాక్టర్.నెమ్మాది ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఐ బి ఎస్ సెమినార్ హాల్ నందు జిల్లానూతనకమిటీఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికిరాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు హాజరయ్యారు.

రాష్ట్రఅధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్,జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో,రాష్ట్రనాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్,జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న,రాష్ట్రకోశాధికారి చింత జాన్విల్సన్, రాష్ట్రసహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు,మరియుఇతర జాతీయ,రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ,మాన్యులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి నాయకత్వంలో, ఎస్సీ ల ఏ.బి.సి. డి.వర్గీకరణ సాధించటంతో పాటు దళిత, గిరిజన, బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల, బహుజన సమాజ శ్రేయస్సుకై జరిగే ఉద్యమాలు, పోరాటాలలో తన మేధస్సు,కలము,గళముతో తన వంతు పాత్రను పోషిస్తానని అన్నారు.

## మిర్చి రైతాంగానికి మద్దతు ధర కల్పించాలి

**క్వింటాకు 30.000/- రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి..**

**బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు..**

**నిరసనలకు పిలుపునిచ్చిన రావులపల్లి, మానే..**




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి ఆధారిత రైతాంగం ఎక్కువ గా ఉండి ఆరుగాలం కష్టపడ్డ రైతుకి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమ య్యాయని క్వింటా మిర్చికి మద్దతు ధర కనీసం 30 వేలు ఇవ్వాలని రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకో వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వ హించాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్,మానే రామకృష్ణ పిలుపునిచ్చారు..

## 50 పడకల ఆసుపత్రికి ప్రభుత్వ ఆమోదం




ముదిగొండ నీలగిరి వార్త మార్చి 3.

ముదిగొండ మండల కేంద్రంలో నిర్మించబడే 50 పడకల ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ఆసుపత్రి నిర్మాణానికి రూ. 22 కోట్లు కేటాయించబడ్డాయి. ఈ నిర్ణయం వల్ల ముదిగొండ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కృషి ఫలితంగా సాధ్యమైంది. ఈ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు అత్యవసర వైద్య సేవలు, ప్రాథమిక చికిత్సలు మరింత మెరుగైన రీతిలో అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా మండల ప్రజలు భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుంచి ఇసుక కూపన్లు జారీ - తహశీల్దార్ సునీత ఎలిజిబెత్



ముదిగొండ, నీలగిరి వార్త మార్చి 3:

ముదిగొండ మండలంలో నేటి నుండి (మార్చి 4, 2025) ఇసుక కూపన్ల జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. గంధసిరి, పెద్దమండవ, మున్నేర్ల ప్రాంతాల్లో ఇసుకను తొలగించేందుకు నిర్దేశిత విధా నంలో అనుమతులు ఇవ్వనున్నట్లు తహ శీల్దార్ సునీత ఎలిజిబెత్ ప్రకటించారు.

**కూపన్ జారీ విధానం:**

ఒక్క ట్రాక్టర్ లేదా ట్రక్కు ఇసుక కోసం రూ. 1500 బ్యాంక్‌లో చెల్లించాలి.చెల్లించిన డిడిని తహశీల్దార్ కార్యాలయంలో అందజేసి కూపన్ తీసుకోవాలి.రోజుకు ఒక్క ట్రాక్టర్‌కు ఒక్క కూపన్ మాత్రమే జారీ చేయబడుతుంది.

**అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు**

తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ హెచ్చరిక చేస్తూ, ఈ అవకాశాన్ని అక్రమ రవాణాకు ఉ పయోగించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇసుక దుర్వినియోగాన్ని కట్టడి చేసేందుకు అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఇసుక అవసరమైన వారు నిర్దేశిత విధానాన్ని పాటించి, లైసెన్స్ ప్రకారం మాత్రమే తవ్వకాలు నిర్వహించాలని అధికారులు సూచించారు.

## ఘనంగా పిజేపిఎస్ 8 వ వార్షికోత్సవం

**ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక**



నర్సంపేట నీలగిరి వార్త.

పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం 8వ వార్షికోత్సవం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో సంఘం అధ్యక్షుడు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు నర్సంపేట ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల అభివృద్దే లక్ష్యంగా గత 8 సంవత్సరాలు జర్నలిస్టుల పరపతి సహకార సంఘం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఒకరికొరకు పరస్పరం సహకారం చేసుకుంటూ ముందుపోవాలని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక.

పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నికల అధికారులుగా పోడేటి అశోక్, కాసర్ల నరసింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా కోదాటి గోపాలకృష్ణ,కార్యదర్శిగా రడం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా పాలంచ సత్యనారాయణ, కోశాధికారిగా సామల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుల శ్రీనివాస్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా వేములపల్లి వెంకటరామయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పిట్టల కుమారస్వామి,శీలం రమేష్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్,తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్,కర్ల వెంకటరెడ్డి, మచ్చిక రమేష్ గౌడ్, పెండెం శివానంద్,జూలూరి హరిప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బ్రాండ్ 'పాదెం'కు ఎంఎల్‌సి ఇవ్వాల్సిందే : పాదెం'తోనే పార్టీకి శ్రీరామరక్ష

**- కాంగ్రెస్ కంచుకోట 'పాదెం'**

**- పార్టీ అధిష్టానం ఆలోచించి నిర్ణయించాలి**

**- చింతిరాల రవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

కష్టకాలంలో కాంగ్రెస్‌కు ప్రాణం పోసి, తెలంగాణలో కాంగ్రెస్ పునర్జీవానికి నాంది పలికి, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచి, అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటే ఎలా ఉండాలో...? చూపించిన రాజకీయ దురంధరులు, కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ, గిరిజన నేత భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కి తప్పకుండా ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని, తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో మనోధైర్యాన్ని కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని, పలుదపాలు ఎమ్మెల్యేగా చేసి, మచ్చ లేని నేతగా, గిరిజన ప్రాంత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రగతికి 'పొదెం' చేసిన సేవలు మరువ లేనివన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వలవేసి, అనేకమందిని లాక్కొని పోయినా, పొదెంకు ఆ సమ యంలో ఆఫర్ల మీద ఆఫర్లు ఇచ్చినా...? హెూదాలు, నగలు, వజ్ర వైడూర్యాలు, కోట్లాది రూపాయల నగదును తృణప్రా యంగా తోసిపుచ్చి రాజకీయ విలువలేంటో సమాజానికి చాటిన ఆదర్శ నేత 'పొదెం' అన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా, కార్యకర్తలను అం టిపెట్టుకొని, కాంగ్రెస్ తోనే నా జీవితం అంటూ ముందుకు సాగుతున్న 'పొదెం' లాంటి నికార్సైన కాంగ్రెస్ నేతను కాంగ్రెస్ అధిష్టానం తప్పకుండా గుర్తించాలని, ఎమ్మెల్సీ పదవితో గౌరవించాలని, కాంగ్రెస్ తీసుకునే ఈ చక్కని నిర్ణయం, అదే చక్కని సందేశంగా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, శీలం రామ్మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చితిరాల సుధీర్,అసంబ్లీ ప్రెసిడెంట్ యడారి. ప్రదీప్, వాసిరెడ్డి.సాంబ శివరావు, కే. వరుణ్,శ్యామ్ రాం ప్రసాద్, కొత్తగూడెం టీ.పి.సి.సి మెంబెర్ జె బి.శౌరి, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లడి నర్సింహారావు,ఓబీసీ జిల్లా అధ్యక్షులు జె. రాజ శేఖర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీఖాన్, మైనారిటీ నియో జకవర్గ అధ్యక్షులు గౌస్ మహానిద్దిన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పౌల్, సుజాత నగర్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే పూర్తిచేయాలి

**ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్**



ముదిగొండ, నీలగిరి వార్త మార్చి 3:

ఎస్సీ వర్గీకరణను త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 5న ఖమ్మం కేంద్రంగా జరగనున్న మాదిగల మహా దప్పు ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలో సమా వేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షుడు బొడ్డు అనిల్ మాదిగ, పడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్‌చార్జ్ ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణపై డిమాండ్లు**

ఈ సందర్భంగా మాట్లాడిన వెంకటేశ్వర్లు మాదిగ, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, ఎస్సీ వర్గీకరణను "ఏ, బీ, సీ" గ్రూపులుగా కాకుండా "ఏ, బీ, సీ, డీ" గ్రూపులుగా విభజించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలన్నారు.

**మాదిగలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వాలి**

తెలంగాణలో మాదిగలు అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ, వారికి న్యాయం జరుగడం లేదని విమర్శించారు. మాదిగల కు కనీసం ఇద్దరికి మంత్రి పదవులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**దప్పుల ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపు**

ఈనెల 4 నుండి 10 వరకు నిరసనగా దప్పుల ప్రదర్శనలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా మార్చి 5న ఉదయం 10:00 గంటలకు ఖమ్మం కేంద్రంగా మాదిగల మహా దప్పు ప్రదర్శన జరుగుతుందని, అందులో గ్రామ, మండల స్థాయిలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, యద్ర రాతి నాగరాజు మాదిగ, నజీమ్ పాషా, సాయి విజయ్ కుమార్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## డిజె సౌండ్స్ పెడితే జైలుకే

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వివాహ మరియు ఇతర వేడుక లలో డిజె సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును డీజేలను సీజ్ చేయబడును ఇంటర్మీడియట్, 10 ఇతర పోటి పరీక్షలు ఉ న్నందున వివాహ ఊరేగింపుల లో ఇతర వేడుకలలో డిజె సౌండ్స్ పెట్టి విద్యార్థుల కు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డిజె సౌండ్స్‌ను నడిపే ఆపరేటర్లపై, డిజె ల యజమానులపై వేడుకల కోసం డిజె సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డిజె లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపబడును. కావున డిజె సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డిజె సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని వరంగల్ డివిజన్ పోలీస్ వారి హెచ్చరిక.

## మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సహకరించాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



పరకాల నీలగిరి వార్త.

సోమవారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎంఎల్ఏ నివా సంలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన గాడే పల్లి గుంటూరు పల్లి రైతులతో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.భూ సర్వేకు సహకరించాలని, భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు అందించే పరిహారాన్ని ఇప్పిస్తామని రైతులకు చెప్పారు. రైతులు ప్రభుత్వానికి సహకరించి భూసేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలు గజేయకుండా అధికారులకు ప్రభుత్వానికి సహకరించి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి తమవంతుగా రైతులు సహకరించాలన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంతో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణ భూసేకరణ 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లడం జరిగిందని అన్నారు.

## సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రెండు పి .జి సీట్లు (డిఎన్‌బి ) కోర్సులు మంజూరు.



**కేంద్ర ప్రభుత్వ వైద్య సంస్థ.. ఎంసిసి, డిజిహెచ్ఎస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో, కేంద్ర ప్రభుత్వ మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ డి జి హెచ్ ఎస్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్‌లు ఫ్యామిలీ వెల్ఫేర్ వారిచే ఆర్థోపె డిక్ విభాగంలో రెండు పీజీ కోర్సుల సీట్లు మంజూరు చేసిన దని తెలుపుటకు సంతోషం వ్యక్తపరిచిన హాస్పిటల్ యాజ మాన్యం.వరంగల్‌లో ఆర్థోపెడిక్ విభాగంలో డిఎన్‌బి సీట్లు మంజూరైన ఏకైక హాస్పటల్ గా సంరక్ష హాస్పిటల్ గుర్తింపు పొందింది. గత ఎనిమిది సంవత్సరా లుగా వైద్య విభాగంలో ఉత్తమ ప్రమాణాలతో వైద్య సేవలు అందించిన సంరక్ష హాస్పిటల్‌కు కేంద్ర ప్రభుత్వంచె దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నమనీ హాస్పిటల్ యాజమాన్యం తెలి పింది. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి డిఎన్‌బి కోర్సులో ప్రవేశం



పొందిన డాక్టర్ హిమాలయ గుప్తాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి గారు సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏప్రాన్ , స్టెత్‌ను (%ాజూతీశీఅ , శ్‌వ్‌ష్ట్రశీంఒశీజూవ%) బహుకరించినారు.

పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ .దొడ్డ. రమేష్ , వైస్ చైర్మన్ డాక్టర్ కె. తిరుపతిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రవణ్, డాక్టర్ అజిత్ మహమ్మద్ , డాక్టర్ మోహన్ రావు , డాక్టర్ సంధ్య డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ పోలా నటరాజ్ పాల్గొన్నారు.

## పోలీసులకు ధీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి

**పురోగతిపై సంతృప్తి.. మరింత కృషి దిశగా పయనించాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అదేశాలు.**





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఖమ్మం,కొత్తగూడెం,పెద్దపల్లి, కాగజ్‌నగర్ , నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి డ్కెరెక్టర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు..ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టే బుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసిడిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ విబికమలాసన్‌రెడ్డి అన్నారు.

సోమవారంఖమ్మం,కొత్తగూడెం, పెద్దపల్లి,కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుం చి కానిస్టేబుల్ వరకు డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది.తెలంగాణలో ఎక్సైజ్‌శాఖ పట్టుకుంటున్న గం జాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలో పట్టుకోవడం అనందంగా ఉందన్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాల ను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గం జాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుందని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు.

గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జీషీట్స్ రాయాలని సూచించారు.ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు.ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భా గంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో డ్కెరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏ సి గణేష్,సీఐ రహిమ్‌ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్ లను డ్కెరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## శివనగర్‌లో కోతుల బెడద భయాందోళనలో ప్రజలు

**పది రోజులలో ముగ్గురిపై దాడి**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



నగరంలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. రోడ్లపై పోతున్న బాట సారులపై కూడా కోతులు దాడి చేస్తున్నాయి. మరికొం దరు కోతులు దాడి చేయగా పరిగెత్తి కిందపడి గాయాల పాలవుతున్నారు. ఆదివారం 34 డివిజన్ శివనగర్‌లో తన ఇంటి ముందర కోతులు ఉండగా పక్క నుండి ఇంట్లోకి వెళుతున్న క్రమంలో ఒక్కసారి కోతులు బాధితుల సత్యం పైకి రాగా భయపడిన సత్యం పరిగెత్తు తూ కింద పడడంతో చేతులకు కాళ్లకు గాయాల య్యా యి.రోడ్డుపై పడిపో యిన సత్యం పై కోతులు దాడి చేస్తుండగా గమనించిన, కార్పొరేటర్ పిఏ బజ్జు అంజయ్య స్థానికులతో కలిసి రాళ్లతో కర్రలతో కోతులను భయపెట్టగాఅవి పారిపోయాయి. గత 10 రోజులలో కోతులు ముగ్గురిపై దాడి చేశాయి. 34 డివిజన్ పారిశుద్ధ కార్మికురాలు గన్నారపు తేజమ్మ, పోలె పాక రాజులపై కోతులు దాడి చేశాయి. పారిశుద్ధ కార్మికురాలు తేజమ్మ తీవ్రంగా కోతుల దాడిలో గాయపడగా స్థానికులు, జవాన్ 108 ఫోన్ చేసి ఎంజిఎంకు తరలించారు. పోలేపాక రాజు కోతుల దాడిలో గాయపడ్డాడు కోతులు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై, బాటసారులు చేతి సంచులతో వెళ్తుండగా వారిపై దాడి చేస్తున్నాయని స్థానికులు వెల్లడించారు. కోతులు ముకుమ్మడిగా ఇంట్లోకి చొరబడి నిత్యావసర వస్తువులు చిందరవందర చేస్తూ గృహస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయని గృహిణిలు వెల్లడించారు. బజ్జూరీ అంజయ్య మాట్లాడుతూ శివనగర్ లో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని ముగ్గురే కాకుండా వేరే ప్రాంతంలో కూడా కోతుల దాడులలో గాయపడుతున్నారని అంజయ్య తెలిపారు. తక్షణమే కోతులను బంధించి అడవి ప్రాంతాలకు తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని, యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్‌ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 3

పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుగారు,శాసనసభ సభ్యులు పాయం వేంకటేశ్వర్లు గారు, జారే ఆదినారాయణ .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం గ్రామం వద్ద గల దుమ్ముగూడెం ఆనకట్టను అశ్వాపురం మండలంలో బిజీ కొత్తూరు గ్రామం వద్ద గల సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో తో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు,శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు, జారే ఆదినారాయణ పరిశీలించారు..ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉందన్నారు.తెలంగాణకు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రి ని కలిసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ కి వెళ్ళారన్నారు, దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు, సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారన్నారు..



## మిస్టరీ హత్య కేసును చేధించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గత రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసిపి సతీష్‌బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ అప్పంగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్ధురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తులో బయటపటడంతో వృద్ధురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండిరగ్‌లో వుంది పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమములో డిసిపి రవీందర్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అనుమకొండ నీలగిరి వార్త.

మండలాల్లో ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష హనుమకొండ ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరి



యల్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 3

మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను శ్రీ ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ , అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ , కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ గారు కార్యదర్శి మోదుగు వేలాద్రి గారు ట్రెజరర్ కే శేషు ప్రసాద్ గారు హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ గారు ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు గారు హాజరయ్యారు.

మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహ కులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్న, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలి

**- మిర్చి పంటను ఆహార పంటగా గుర్తించాలి**

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 3:

ఖమ్మంలో మిర్చిబోర్డును ఏర్పాటు చేసి క్వింటా ఒక్కంటికి రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో రాను రాను ధరను తగ్గిస్తున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, మాస్లైన్ పార్టీలు అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పక్షాల నేతలు మాట్లాడుతూ ఖమ్మంలో ప్రధాన పంటల్లో మిర్చి కూడా ఒకటని ఈ ఏడాది అననుకూల వాతావరణ పరిస్థితులు ఇతరత్రా కారణాలతో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటా రూ. 20వేలకు విక్రయించిన మిర్చి ఇప్పుడు కేవలం రూ.12 వేల నుంచి రూ.13వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఖమ్మంలో మిర్చి సాగుకు అనుకూలంగా మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని




డిమాండ్ చేశారు. క్వింటా రూ.25వేల చొప్పున కొనుగోలు చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని నేతలు తెలిపారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వానికి భవిష్యత్తు లేదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పక్షాల నేతలు తాతా మధు, సంద్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వర రావు, బానోత్ చంద్రావతి, పోతినేని సుదర్శన్రావు, దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, అడపా రామకోటయ్య, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, బాగం ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సహచర ఎంపీలను సత్కరించిన ఎంపి రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు,సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు. ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు, ఒడిషా నివాసి కుంతియాలు రాజ్యసభ సభలో సహచర సభ్యులు. సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.

## వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వివాహ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా. ప్రతాప్ నగర్‌కు చెందిన ఈసంపల్లి ప్రభాకర్. గారి కూతురు వివాహంలో పాల్గొని. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

## ఎంపీ వద్దిరాజు తన సహచర ఎంపీలకు సత్కారం



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 3

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు,సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు. ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు,ఒడిషా నివాసి కుంతియాలు రాజ్యసభ సభలో సహచర సభ్యులు. సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.

## తిరుమలాయపాలెం మండలంలో దయాకర్ రెడ్డి పర్యటన



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 3

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సటాప్మాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న ఓ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్, తోట వెంకట్, వాసు, చింతకాయల యశ్వంత్, మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.